విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 19 నవంబరు 2025 8 పేజీలు

సంక్షోభంలో ప్రజాస్వామ్యం

- సామాజిక న్యాయం, ఆత్మగౌరవం దక్కాలంటే కులగణన జరగాలి
- గాడ్సే వారసుల చేతిలో పాలన
- దళితులు, మైనార్టీలు, అణగారిన వర్గాలపై పెరుగుతున్న దాడులు
- సీపీఐ ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర - ఒంగోలు : సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం దక్కాలంటే జనగణనలో కుల గణన చేపట్టి, ఆయా వర్గాలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలలో ప్రాతినిధ్యం వహించేలా రిజర్వేషన్ కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం, దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సీపీఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాత పాలన సాగుతుందన్నారు. అణచివేత, అంటరానితనం, కుల, మత వివక్ష, హింస పెట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కను సన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం ఎస్సీలపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, ఎస్టీలపై 12,960 కేసు నమోదు అయ్యాయని, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగటం పెరగటం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి

మిగతా 2 లో ...

తరగతి గదిలో సమానత్వం పాటించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : తరగతి గదులలో విద్యార్థులను చిన్నచూపు చూడకుండా భేదాభిప్రాయాలు లేకుండా ఉపాధ్యాయులు సమానత్వం పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మానసిక ఆరోగ్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. భవిష్యత్తు సమాజ నిర్మాణం తరగతి గదులలోనే ప్రారంభమవుతుందనే విషయాలను అధికారులు గుర్తించాలన్నారు. 6.7 శాతం విద్యాసంస్థల్లోనే ఆత్మహత్యల కేసులు నమోదవుతున్నాయని వివరించారు. రేపటి భావి భారత పౌరులను చక్కగా బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల్లో

మిగతా 2 లో ...

నిషాచరులకు చుక్కలే..

- మద్యం బాబులపై ఎస్పీ ఉమామహేశ్వర్ ఉక్కుపాదం
- బహిరంగంగా మద్యం సేవించినా.. మద్యం మత్తులో బండి నడిపిన కేసు నమోదు
- 64 రోజుల్లో 3,243మందిపై కేసులు
- ఎస్పీ స్పెషల్ ఫోకస్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : డ్యూటీ దిగాం.. రెండు పెగ్గులు వేసి ఇంటికి వెళ్దాం...ఆఫీసు ముగిసింది... నాలుగు పెగ్గులు వేసి నలుగురుతో కొంచెం సేపు సరదాగా గడిపేద్దాం.. బహిరంగ ప్రదేశాల్లో కూర్చొని పకృతిని ఆస్వాదిస్తూ రెండు బీర్లు వేద్దాం అని ఇన్నాళ్లు కాలం గడుపుకుంటూ వచ్చిన మద్యం ప్రియుల కిక్కును జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ కిక్కు వదిలించేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా.. మద్యం సేవించి వాహనం నడిపినా కేసులు నమోదు చేయాలనే స్పష్టమైన ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీసు యంత్రాంగం మత్తు దిగేలా కేసులు నమోదు చేస్తున్నారు.

- మద్యం మత్తులో ప్రమాదాలు జరగటం.. చట్టవ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడం వంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని గణంకాలు చెబుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉమామశ్వేర్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు శాంతి భద్రతల పరిక్షణలో భాగంగా ఎవరైనా కిక్కులో కనపడితే కేసు నమోదు చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తుండగా.. మరోవైపు పగలు కూడా డ్రోన్‌సాయంతో మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో

మిగతా 2 లో ...

సామాజిక న్యాయం కరువు

- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- బాపట్లలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - బాపట్ల : దేశ ప్రజలకు సామాజిక న్యాయం కరువైందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. సీపీఐ జాతీయ నాయకత్వం పిలుపులో భాగంగా బాపట్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సింగరకొండ మాట్లాడుతూ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని జన గణనలో కులగణన చేపట్టాలని, దళిత గిరిజన మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి చేపట్టిన 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన, అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ముత్తిరెడ్డి శ్రీనివాసు, మామిడి బత్తుల వెంకటేశ్వర్లు, గోపిరాజు, ఫణి పాల్గొన్నారు.

బదిలీ పొందిన ఉపాధ్యాయులను

వెంటనే రిలీవ్ చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కే.ఎర్రయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : బదిలీ పొంది రిలీవర్ లేక ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కే. ఎర్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం మండలం శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం పెద్దారవీడు మండలంలోని సుంకేసుల, కలనూతల గుండంచర్ల, కే.నాగులవరం గ్రామాలలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో జరిగింది.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల సమస్యలను కూడా అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 మార్చి లో పదవ తరగతి మూల్యాంకనము చేసిన హిందీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే డీఎస్సీ ఉపాధ్యాయులు లీవ్ యాప్ ద్వారా సెలవు పెట్టుకోవడంలో వున్న ఇబ్బందులు తొలగించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పి. మల్లికార్జున రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొం డపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో ఈనెల 20న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఈ జాబ్ మేళాలో దాదాపుగా 9 కంపెనీలు పాల్గొంటాయన్నారు. 19 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు జిరాక్స్ సరిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం రూ.13 వేల నుంచి రూ.20 వేల వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి. విజయకుమారి సెల్ 9553945387, 8187084281 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆర్టీసీ బస్సు, మోటర్ బైక్ ఢీ

ఒకరు మృతి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఆర్టీసీ బస్సు మోటార్ బైక్ ఢీకొని ఒక వ్యక్తి మృతి ఒక వ్యక్తికి తీవ్రగాయాలు అయినా సంఘటన శ్రీశైలం ఘాట్ రోడ్‌లో చిన్నారుట్ల సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. అందిన సమాచార మేరకు కనిగిరి గ్రామానికి చెందిన, షేక్.ఖాజావలి(27), స్వామి శ్రీశైలం నుండి తిరిగి వస్తుండగా అదే సమయంలో మార్కాపూర్ నుండి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురు ఢీ కొనడంతో కలిగిరి గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్వామికి తీవ్రగాయాలు కావడంతో సుండి పెంట వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలిసిన వెంటనే దోర్నాల ఎస్సై వి మహేష్ సిబ్బందితో సగతా స్థలానికి వెళ్లి, పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు పంచామృతాభిషేకం

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రసిద్ధి గాంచిన వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బుధవారం 7 గంటలకు స్వాతి నక్షత్రం సందర్భంగా యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారికి అంగరంగ వైభవంగా పంచామృతాభిషేకం తిరుప్పావడ సేవ నిర్వహించబడుతుందని ఆలయ ప్రధాన అర్చకులు వెంకట లక్ష్మీ నరసింహాచార్యులు మంగళవారం ఒక ప్రత్యేక ప్రకటనలో వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కోటి దీపోత్సవం

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి ఇసుక వాగులోని పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక ఆఖరి సోమవారం రోజున అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా శివుని యొక్క ప్రతి రూపాన్ని ఉప్పుతో నిర్మించి కోటి దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో స్వాములు అలాగే మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

అన్నదాత సుఖీభవకు..రూ.25.30కోట్లు

విశాలాంధ్ర -కంభం : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామి రెడ్డి మంగళవారం అన్న దాత సుఖీభవ అర్హుల జాబితాను తహసీల్దార్ సురేష్‌తో చర్చించారు. అనంతరం నారాచంద్రబాబు బుధవారము అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గంలో 37వేల 649 రైతులకు 25 కోట్ల 35 లక్షలనగదు పంపిణీ చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. రైతులు పంట నష్టాలతో సతమతమవుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అన్నదాత సుఖీభవ నిధులు నగదు విడుదల చేయడము రైతులకు ఎంతోమేలు జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం అర్హులైన రైతులఖాతాల్లో నిధులు జమ అవుతాయన్నారు. రైతులు వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతుల వైపు మోదీ సర్కారు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ప్రతి రైతు కుటుంబం అభ్యున్నతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు విడుదలకు మరొక అడుగు ముందుకేశారని దోర్నాల మండల మాజీ బీజేపీ అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడు తూ ఏటా రైతుకు రూ.20,000 ఆర్థిక సాయం అందించాలన్న పరిపాలనా సంకల్పాన్ని నిలబెట్టుకుంటూ మొదటి విడతగా రూ.7,000, 2025 ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రేపు రెండో విడత నిధులు 46.86 లక్షల మంది రైతులకులి ప్రయోజనం చేస్తూ విడుదలకు సిద్ధం అయిందని తెలిపారు.

జార్జి కళాశాలలో విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-మార్కాపురం :

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం బిటెక్, డిప్లమా విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఎంపవర్ కార్యక్రమ నిర్వాహకులు మరియు ప్రముఖ మానసిక ఆరోగ్య నిపుణులు సాంబశివ రెడ్డి హాజరై కమ్యూనికేషన్ టైం మేనేజ్మెంట్ పబ్లిక్ స్పీకింగ్, సెల్ఫ్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక శాస్త్ర ప్రకారం ఎవరైనా వెయ్యి గంటలు ఒక అంశం మీద ఏకాగ్రత సాధిస్తే వారు ఆ అంశంపై పట్టు సాధించి నిపుణతను పొందుతారని, 24 గంటల సమయంలో సుమారు 5 గంటల సమయము మన యొక్క నిపుణతను పెంపొందించుకోవడానికి అందుబాటులో ఉంటుందని, తద్వారా ఏదైనా ఒక నైపుణ్యాన్ని సంపాదించుకోవడానికి సమయం ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఈ విషయంలో ఈ సమయాన్ని వృధా చేస్తే ఆ నైపుణ్యాలను నేర్చుకోలేరని కనుక సమయ పాలనను విద్యార్థి దశలోనే పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్. రాజాబాబు,డీన్ అకాడమిక్స్, ఫస్ట్ ఇయర్ అసిస్టెంట్ డీన్,వివిధ విభాగాధిపతులు ఫస్ట్ బీటెక్, డిప్లమా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సమానత్వం పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

మానసిక స్థితి మెరుగుపరచాలని, మానసికస్థైర్యాన్ని వృత్తి చేయాలన్నారు. ఇందు కొరకు పాఠశాల, కళాశాల, కోచింగ్ సెంటర్లలో వందమంది విద్యార్థులు దాటితే తప్పనిసరిగా ఒక సైకియాట్రిస్ట్ ఉండాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నైతిక విలువలను పెంపొందించాలన్నారు. మానసిక ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, పాటించాల్సిన నిబంధనలపై ప్రతి విద్యా సంస్థకు వాటి ప్రతులను పంపాలన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రతి విద్యార్థి సంస్థలో ఫిర్యాదుల విధిగా ఉంచాలని, ప్రతి రెండవ సోమవారం నాలుగవ సోమవారం వాటిని అధికారులు తెరిచి చూడాలన్నారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే వాటిపై తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవాలన్నారు. మానసిక ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు, ఆత్మహత్య ఆలోచన వచ్చే విద్యార్థుల కొరకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 14416 టెలిమానస్ ను ఏర్పాటు చేసిందని కలెక్టర్ చెప్పారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు ఎవరైనా ఈ నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. 24 గంటల పాటు టెలి మానస్ పనిచేస్తుందన్నారు. జిల్లాలోని 19 డిగ్రీ కళాశాలలు, 184 జూనియర్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలలోనూ వీటిని నోటీస్ బోర్డ్ లో ఉంచాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా ఈ సేవలు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కర్మ యోగి ద్వారా ఆన్ లైన్ తరగతులు వినేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అవగాహన కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. విద్యార్థుల్లో మానసికస్థైర్యాన్ని పెంపొందించ దానికి ఉపాధ్యాయులు ఒక గంట సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జుబేర్, కమిటీలోని అధికారులు పాల్గొన్నారు.

సంక్షోభంలో ప్రజాస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

పొల్పడటం అందరం చూసామన్నారు. మోదీ పాలనలో ఎస్సీ, ఎస్టి, రక్షణ ప్రశ్నార్థక మైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్ట కొట్టేలా, అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని, గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. తెలంగాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టి, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందన్నారు.

ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యకు హక్కులను హరించే దుష్టశక్తులను ఐక్యంగా ఉద్యమించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 2026 జనవరి నుండి నిర్వహించే జన గణనలో కుల గణన కూడా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు బేగ్, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, బీసీ సంఘాల నాయకులు మస్తానావు మాట్లాడారు. అనంతరం డిఆర్ఓ ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి నల్లూరి మురళి, సీపీఐ నాయకులు ముత్తన అంజయ్య, ఎంఎ సాలార్, నూనె మోహన్రావు, ఉప్పుటూరి ప్రకాష్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిషాచరులకు చుక్కలే..

(మొదటిపేజీ తరువాయి)

మద్యంమత్తులో బయట కనపడాలంటే భయపడుతున్నారు.

– బాపట్ల జిల్లాకు సెప్టెంబర్ 14న బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ కేవలం 64 రోజుల్లోనే 3243 కేసులు నమోదు చేసి మద్యంబాబులకు ఝలుక్ ఇచ్చారు. వీటిలో 742 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా.. 2501 కేసులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు కావటం విశేషం. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తీసుకున్న నిర్ణయంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించాలన్నా. సేవించి బండి నడపాలన్నా భయపడే పరిస్థితి ఏర్పడింది.

గ్రంథాలయ వారోత్సవాలలో ఆటల పోటీలు

విశాలాంధ్ర- వెలిగండ్ల: మంగళవారం గ్రంథాలయ 58వ జాతీయ వారోత్సవాలలో భాగంగా వెలిగండ్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన కుర్చీలాట డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించేందుకు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సాయి వికాస్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో ఈ యొక్క పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునిలు అనిత, రజిత, ధనలక్ష్మి సలోమి పాల్గొన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

విశాలాంధ్ర - కనిగిరి : దళిత గిరిజన మైనారిటీలపై దాడులను ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపుమేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కనిగిరి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు అధ్యక్షతన మంగళవారం కనిగిరిలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ యాసిన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇంకా దళితులు గిరిజనులు మైనార్టీ వర్గాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఏర్పరుచుకున్న రాజ్యాంగాన్ని నేడు బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థలకు మాత్రమే పెద్దపీట వేస్తుందని బడుగు బలహీన వర్గాలకు అలాగే కార్మిక శ్రామిక వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందని తెలిపారు. 40కి పైగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల శ్రమను దోచుకునే ప్రయత్నం నేడు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జనగణనలో కుల గణన జరగాలని ఈ ధర్నా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత గిరిజన మైనారిటీ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. 7 శాతం ఉన్న జనాభా అధికారంలో ఉంటే 93 శాతం జనాభా ఉన్న ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. సామాజిక న్యాయం జరగాలంటే కులగణన జరగాలని స్పష్టం చేశారు. పక్క రాష్ట్రంలో కులగణన చేపట్టిన మన రాష్ట్రంలో కులగణన చేపట్టలేదని దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమాలను చేపట్టినట్టు తెలియజేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, నియోజకవర్గ సమితి సభ్యులు పోతల ప్రభాకర్, మౌలాలి, పందిటి మోహన్, గులాం హుస్సేన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన జరగాలని కుల ప్రాతిపదికన ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు కేటాయించాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రజలు అధికంగా నివసిస్తున్న వీరికి మాత్రం రాజకీయ లబ్ధి చేకూరడం లేదని అన్నారు. జనగణనలో కుల గణన చేపట్టి కుల ప్రాతిపదికన ప్రకారం సీట్లు కేటాయించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం మండలం కార్యదర్శి ఎస్ కే వై పెద్ద మస్తాన్, వజ్రాల సుబ్బారావు, గుజ్జల బాలిరెడ్డి, ఖాసింపీరా, పుట్ట సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఇఫ్రాజ్, సూరిబాబు, పాలపర్తి మస్తాన్రావు, ఎస్ కే వై మౌలాలి, ఎస్ రమేష్ ,బషీరా నియోజకవర్గ అన్ని సిపిఐ శాఖల సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ' ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర- వెలిగండ్ల : అన్నదాత సుఖీభవ రైతులతో ముఖాముఖి జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అన్నదాత సుఖీభవ రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నందున సభా ప్రాంగణాన్ని నియోజకవర్గ వ్యవసాయ అధికారి ఏ డి ఏ జైలులాబ్దిన్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని అనంతరం ఒంటిగంటకు అన్నదాత సుఖీభవ రెండో విడత రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారని మండలంలో ఉన్న రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కీసర రమణారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, సింగిల్ విండో డైరెక్టర్ యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల అధికారి ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కసునూరి మౌలాలి పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణ వేడుకలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వేద పండితులు గ్రామ అర్చకులు వావిలాల సూర్యప్రకాశరావు వి వెంకట సుబ్రహ్మణ్యం గృహ ఆవరణలో గల శ్రీ సాయిబాబా సత్సంగ కేంద్రం నందు మంగళవారం ఘనంగా గంగా పార్వతి సమేత మోక్ష రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగినవి. వీటికి ఉభయ దాతలుగా పారిశ్రామికవేత్త మట్టా వెంకట మురళీకృష్ణ వెంకట రాధా కుమారి వ్యవహరించారు. వేద పండితులు వి.సూర్య ప్రకాష్ రావు వెంకట సుబ్రహ్మణ్యం హనుమంత ప్రసాద్ సముద్రాల హిమకర్‌లు ఈ శివ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఎంవి.మురళీకృష్ణ రాధా కుమారి, దంపతులు వి.నాగ సాయి కృష్ణ శర్మ దంపతులు కూర్చున్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

విశాలాంధ్ర-సిఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సర విద్యార్థులు మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శీలంవారిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సమతుల్య పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమం లో కౌలూరి రఫియా, కొట్టె ప్రసన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ని ప్రజలకి తీసుకెళ్లాల్సిన బాధ్యతలు కుటుంబ సాధికారిక సారదులపై ఉందని మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు మండలంలోని అయ్యవారిపల్లి, అయ్యన్నకోట గ్రామాలలో కుటుంబ సాధికారిక సారుదుల సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసింహారావు, మాజీ టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా తెలియపరచాలన్నారు. అర్హులై యుండి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులు దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీ,కో ఇంఛార్జ్ అడుసుమల్లి ప్రభాకర్ రావు, గోళ్ళ వీరబాబు, టీడీపీ నాయకులు తుమ్మ అంజనేయరెడ్డి, బిల్డర్, పువ్వాడి వెంకటేశ్వర్లు, అయ్యవారిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మార్నేని రామకృష్ణ, బూత్ ఇన్చార్జి చీమలదిన్నె రవీంద్ర బాబు, వేమూరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళవారం నాగి పూల గురవయ్య, వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప, శివ, వెంకటేశ్వర, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నాగి తిరుపతమ్మ, నాగి తిరుమలకి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. కావిటి వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 18వ తేదీ నాగి పూల గురవయ్య కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాల రోశయ్య స్వామి, నాగి తిరుమల , నాగి రామ, నాగి శ్రీను, మాల ధారణ స్వాములందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ క్రాఫ్ నమోదులో అభ్యంతరాలు తెలియజేయాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : ఈ పంట నమోదులో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద అలవలపాడు గుదేవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రంగా కృష్ణ మాట్లాడుతూ ఈ పంట నమోదు జాబితా ఆయా గ్రామ సచివాలయాలలోని రైతు సేవా కేంద్రాలలో ఉంచడం జరిగిందన్నారు.

సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం హర్షణీయం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర - దర్శి: తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులు పాటు కల్పిస్తూ టీటీడీ ప్రకటించడం హర్షణీయమని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం ఒక ప్రకటన లో తెలియజేసారు. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనవకాశం ఇస్తూ సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. వైకుంఠ దర్శనాల ప్రారంభమయ్యే మూడు రోజులు రూ. 300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దుచేసి, జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు రోజుకు 15 వేలు రూ. 300 దర్శన టికెట్లు,1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యులర్ పద్ధతిలో కేటాయించడం, మొదటి మూడు రోజులకు ఈ-డ్రిప్ ద్వారా టికెట్లు కేటాయించడం శుభపరిణామన్నారు. నవంబర్ 27 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తూ టీటీడీ ప్రకటించడం జరిగింది అన్నారు. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్లు కేటాయించారని, టీటీడీ వెబ్సైట్ తోపాటు, మొబైల్ యాప్, సిస్టం ద్వారా కూడా రిజిస్ట్రేషన్ టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరిపేందుకు టీటీడీ అవకాశం కల్పించిందన్నారు. అంతేకాకుండా వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా తిరుపతి తిరుమల ప్రాంత స్థానిక భక్తులకు జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5000 టోకెన్లు కేటాయించిందన్నారు.

నేడు రైతులు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్ర ప్రభుత్వం నేడు రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేస్తున్నట్లు యర్రగొండపాలెం వ్యవసాయ శాఖ అధికారి కె.నీరజ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు మండలంలో వాదంపల్లి, అమానిగుడిపాడు రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. వ్యవసాయ అధికారి కే.నీరజ మాట్లాడుతూ గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రేపు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండవ విడత నగదు మొత్తం ఏడు వేల రూపాయలు అర్హులైన రైతులకు ఖాతాలలో జమ చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రత్యా

మ్నాయంగా మొక్క జొన్న, కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ రెండో విడత

కలెక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీన నిర్వహించుటకు ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత ఆర్థిక సహాయ కార్యక్రమంలో నిర్వహించవలసిన పనులపై జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పథకంలో 2వ విడత కింద రాష్ట్రం నుండి 5 వేలు కేంద్రం నుండి రూ.2 వేలు మొత్తం 7 వేలు లబ్ధిదారులకు అందజేయబడుతుందని, ఈ మొత్తాన్ని పల్లెల్లో మోదీ డబ్బు అని పిలవబడుతుందని ఆయన అన్నారు.

- అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అన్ని రకాల పంటలు పండించే రైతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 326 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయని, ప్రతి రైతు సేవా కేంద్రంలో భారత ప్రధాని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయుటకు ప్రతి ఆర్ఎస్కే కేంద్రంలో స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో సుమారు 100 నుండి 300 మంది రైతులు ఆసీనులు అయ్యే విధంగా కుర్చీలు అమరికా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, ఉద్యానవన,సెరికల్చర్ రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.
- జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత ఆర్థిక సహాయమును ప్రతి లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్‌కు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గ్రామ,మండల స్థాయి అధికారులకు పలు సూచన చేశారు. ఎక్కడ కూడా పిజిఆర్ ఎస్ నందు ఈ విషయమై అర్జీలు రాకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లాలో 1,60,441 మంది లబ్ధిదారులు ఉన్నారని,రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయం 26 కోట్ల 98 లక్షల 50 వేల రూపాయలని, రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద లబ్ధిదారులకు 3135.01 కోట్ల రూపాయలు ఏక మొత్తంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని బచ్చల కూరపాడు గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 57వ జన్మదిన వేడుకలు టిడిపి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు గ్రామంలో అందరికీ మిఠాయిలు పెంచి పెట్టారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు నారాయణరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచి మాజీ సర్పంచి కోనంకి సాల్మన్, బూత్ కన్వీనర్ వెన్న లక్ష్మిరెడ్డి, ఉపసర్పంచ్ మోర సుబ్బారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్న తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు మెట్టు వెంకటరెడ్డి, మోరా శ్రీనివాసులు, గోగుల వెంకట్ నారాయణ, సిహెచ్ కొండలు, ఎడవల్లి కమల్ వలి, జనసేన నాయకులు ఆకుమల్ల గాలయ్య కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర - ముండ్లమూరు : అర్హులైన అందరికీ అన్నదాత సుఖీభవ వ్యవసాయ అధికారి తిరుమల రావు అన్నారు. ముండ్లమూరు మండలంలోని ఉమా మహేశ్వ రపురం, నాయుడుపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. మండల వ్యవసాయాధికారి ఎ.తిరుమలరావు మాట్లాడుతూ 19న అర్హులైన రైతులందరికి "అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ " మొత్తము జమ కానున్నాయని తెలియజేశారు. రైతులు తమ పేరును చూసుకొనుటకు తమ పొలం ఉన్న గ్రామ రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. అన్నదాత సుఖీభవ పథకం కొరకు పొలమును ఆధారు నెంబర్ లింకు చేసుకొని ఉండాలని తెలియజేశారు. అదే విధంగా రైతులు వారి బ్యాంకు ఖాతాలు ఎన్‌పీసీఐ ఇనాక్టివ్ ఉన్నచో యాక్టివేట్ చేయించు కోవాలని, ఇందుకోసం బ్యాంకులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహా యకురాలు శ్రీదేవి, గ్రామ ఉద్యానవన సహాయకురాలు షేక్ ఆఫ్రిన్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ పురోహితులు, అర్చకులకు సన్మానం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఆర్యవైశ్య ప్రముఖులు, విద్యా కమిటీ మాజీ చైర్మన్, సమాజ సేవకులు గోళ్ళ వీర వెంకట సుబ్బారావు మంగళవారం పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే దాదాపు 20 మంది బ్రాహ్మణ పురోహితులు, పూజారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం వేదపండితులు బొద్దుపల్లి పవన్ కుమార్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా వీర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ బ్రాహ్మణ పండితులు, యాగాలు, యజ్ఞాలు, పూజలు చేస్తూ లోక కల్యాణం కోసం పాటుపడుతూ, ధర్మ పరిరక్షణ చేస్తున్నారని కొనియాడారు. పూజారులు భగవంతుడు, భక్తులకు మధ్య సంధాన కర్తలుగా ఉంటూ నిరంతరం సమాజ సేవ చేస్తున్నారు. సనాతన ధర్మ పరిరక్షణ, దేవాలయాల సంరక్షణ పురోహితులతోనే సాధ్యమన్నారు. ఈ పవిత్రమైన కార్తీక మాసం లో 20 మందికి పైగా బ్రాహ్మణ పూజారులను సన్మానించి సత్కరించటం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బ్రాహ్మణ పురోహితులు సుబ్బారావు దంపతులకు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ శర్మ, ప్రసాద్ శర్మ, పార్థ సారధి అన్నమరాజు, వెంకయ్య, రఘునాథ్ శర్మ, సుబ్బయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ హర్షిణీ అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీ హర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ మద్దులూరి సునీతకు డాక్టరేట్ సాధించారు. డాక్టర్ మద్దులూరి సునీత ఎన్ఐటి వరంగల్, తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. డాక్టర్ మద్దులూరి సునీత ఎక్స్‌ప్లోరింగ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఆథరైజేషన్ యూనింగ్ ఎల్రక్ట్రోకార్డ్జిమం అనే పరిశోధన అంశంపై 2021సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పరిశోధన ప్రారంభించి 2025 అక్టోబర్ 13 నాటికి 4 సంవత్సరాల వ్యవధిలో విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధన మార్గదర్శకులుగా ఎన్ఐటి వరంగల్ ఇసిఇ ప్రొఫెసర్ టి కృష్ణకుమార్ మార్గనిర్దేశనం చేశారు. పరిశోధన కాలంలో ప్రొఫెసర్ మరియు సునీత కలిసి 3 పేటెంట్లు దాఖలు చేయడం విశేషం. బోధనలో ఆమెకు 6 సంవత్సరాల అనుభవం ఉంది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీమతి గోరంట్ల కవిత, విభాగాధిపతులు శ్రీమతి పి. శ్రీదేవి, పరిపాలనా అధికారి జె.ఎన్. సురేశ్ కుమార్‌తో పాటు సిబ్బంది సభ్యులు సుల్తానా, ఉమాదేవి, శిరీష, పర్వీన్, అనురాధ, పవని, రాము, పవన్, రఫీ, ఆషిల్ మరియు మనికంఠ లు సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సునీతని సన్మానించారు.

సిగినం రాములమ్మ మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకన మిట్లలోని ఎర్రగడ్డకు చెందిన ప్రజా నాట్యమండలి నాయకుడు సీపీఐ సభ్యుడు సిగినం వెంకటేశ్వర్లు మాతృమూర్తి సిగినం రాములమ్మ 90 అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినది. ఆమెకు ముగ్గురు కుమారులు 9 మంది కుమార్తెలు ఉన్నారు. రాములమ్మ మరణ వార్త తెలుసుకున్న సిపిఐ నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య పత్రా పిచ్చయ్య సిపిఎం నాయకులు పిల్లి బాల నరసయ్య పలువురు నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సలార్

విశాలాంధ్ర-ఒంగోలు : ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంఏ సలార్ ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా తంజీమ్ ఎ.ఇన్సాఫ్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవాడలో నిర్వహించారు. ఇన్సాఫ్ నూతన కమిటీని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈశ్వరయ్యను ఘనంగా సత్కరించారు.

నేడు అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ నిధులు

రైతులు ఖాతాల్లో జమ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు నేడు 19వ తేదీ బుధవారం రైతులు బ్యాంకు ఖాతాల్లో జంకానున్నట్లు, మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద 5000 పీఎం కిసాన్ కింద 2000 మొత్తం 7000 రూపాయలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ కింద 9061 మంది రైతులకు 4 కోట్ల 53 లక్షలు, పీఎం కిసాన్ కింద 79 90 మంది రైతులకు ఒక కోటి 59 లక్షలు రెండు కలిపి 6 కోట్ల 13 లక్షల రూపాయలు రైతులు ఖాతాల్లో జమవుతాయన్నారు. రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి సీఎం చంద్రబాబు అధికారంగా ప్రారంభించే కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.

భూములు ఇచ్చి రిలయన్స్ ప్లాంట్‌కు రైతులు సహకరించండి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని రైతులు రిలయన్స్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు ఇచ్చి సహకరించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పీసీపల్లి నేరేడుపల్లి గ్రామాల రైతులతో సిబిజి ప్లాంట్ భూముల సేకరణ సంబంధించి మాట్లాడారు. సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటు అయితే వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆశాభావవ్యక్తం చేశారు. రైతులందరూ సమిష్టి కృషితో సహకరించి సిబిజి ప్లాంట్ నిర్మాణానికి సహకరించి ప్లాంట్ త్వరగా పూర్తయ్యేందుకు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ ఉష మండల అధికారులు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వామిత్ర సర్వేలో పూర్తి వివరాలు తెలుసుకోండి

విశాలాంధ్ర -తాళ్లూరు: స్వామిత్ర సర్వేలో తమ నివాసాలకు, ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని డిప్యూటీ ఎంపీడీఓ నాగ మల్లేశ్వరి కోరారు. మల్కాపురం పంచాయతీలో మంగళవారం సర్పంచి వలి అధ్యక్షతన స్వామిత్ర సర్వే ఫేజ్ -2లో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో సమాచారం మేరకు పీఎంలను పరిశీలించి పూర్తి స్థాయిలో గ్రామ సభలో ప్రజల ముందు చదివి వినిపించారు.

సముద్ర స్నానాలకు అనుమతి తప్పనిసరి

– ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు

విశాలాంధ్ర–చీరాలటౌన్ : చీరాల – వేటపాలెం తీర ప్రాంతాల్లో ప్రజలు సముద్ర స్నానాలు చేసేందుకు అనుమతిస్తున్నట్లు మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారి టి. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు ప్రజలు తప్పనిసరిగా పూర్తి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇటీవల ప్రభావం చూపిన తుఫాన్ కారణంగా సముద్ర ఒడ్డుకు చేరుకునే ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. వాడరేవు– రామాపురం అనుసంధాన రోడ్డుతో పాటు, రామాపురం – పొట్టి సుబ్బయ్య పాలెం మార్గాల్లో ఏర్పడ్డ గండ్లు, చప్టాలు తీవ్ర ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం కొన్నిచోట్ల రాకపోకలు సైతం అంతరాయం కలుగుతోందన్నారు ముఖ్యంగా రామాపురం వాడరేవు రహదారులు తాత్కాలికంగా ప్రవేశం నిలిపివేయబడిందని ఆర్‌డీవో వివరించారు. దెబ్బతిన్న రహదారులపై రాత్రి వేళల్లో ప్రయాణాలు మానుకోవాలని సముద్ర అలల తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదన్నారు. పిల్లలు, వృద్ధులు, ఈత రాని వారు నీటిలోకి దిగరాదు స్థానిక అధికారుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. యాత్రికులు ఎటువంటి అప్రమత్తత లేకుండా ప్రయాణించ రాదని సూచించారు. పరిస్థితులు పూర్తిగా సరిదిద్దే వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర–నిజాంపట్నం : స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం పెరుగుతాయని ప్రధానోపాధ్యాయులు పి.శివ న్నారాయణ అన్నారు. నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ యూనిట్‌లో 13 మంది బాలికలు, 13 మంది బాలురకు ప్రత్యేక శిక్షణను అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి.శివన్నారాయణ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవా భావం, నాయకత్వ గుణాలు పెంపొందిస్తుందన్నారు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడంలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.పాఠశాలలో నిర్వహించే జాతీయ పండుగలు, పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలలో యూనిట్‌కు చెందిన విద్యార్థులు చురుకుగా పాల్గొంటారని తెలిపారు.అంకితభావంతో పనిచేస్తూ పాఠశాల ప్రతిష్ఠను, గ్రామ గౌరవాన్ని పెంచాలని విద్యార్థులను ఆయన కోరారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం పాఠశాలలో సేవా కార్యక్రమాలకు కొత్త ఉత్తేజం తీసుకువచ్చిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

నేడు రైతుల ఖాతాలో నగదు జమ

విశాలాంధ్ర – యద్దనపూడి : రైతులు ఖాతాలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు జమ అవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఎస్ విపి కుమారి అన్నారు. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం కింద రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. యద్దనపూడి మండలంలో అన్నదాత సుఖీభవ, కింద 4,227 మంది రైతులకు,2.11 కోట్ల రూపాయలు, పీఎం కిసాన్ కింద 3,747 మంది రైతులకు,10.75, కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో జమ అవుతున్నట్లు తెలిపారు. భూమి సాగుదారులకు సంవత్సరానికి రూ.20 వేలలో, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.14వేలు కేంద్ర ప్రభుత్వం నుండి రూ.6వేలు మూడు విడతలగా ఖరీఫ్,రబీ, వేసవికాలంలో ఆర్థికసాయం అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పథకంలో 2వ విడత కింద రాష్ట్రం నుండి రూ.5 వేలు కేంద్రం నుండి రూ.2వేలు మొత్తం రూ.7వేలు లబ్దిదారులకు, అందజేయబడుతుందన్నారు.

బాధిత కుటుంబానికి సాయం అందజేత



విశాలాంధ్ర – పిట్లలవానిపాలెం : చందోలు జుల్ఫా వీధిలో కొన్ని రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన ఇల్లు బాధితులను బాపట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ నాయకులు మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుం బానికి నిత్యావసర వస్తువులు, రూ.10 వేల నగదు సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.ప్రజాసేవకు అధికారం సంబంధం లేదని, బాధితులకు ప్రభుత్వం పూర్తి స్థాయి సహాయం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ షేక్ బాజీ, రాష్ట్ర మైనార్టీ డెవలప్మెంట్ కార్యదర్శి అహ్మద్ హుసేన్, వైస్సార్సీపీ యువజన అధ్యక్షుడు షేక్ మౌలాలి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమీర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌసాన్, నాయకులు మునీర్, ఇషాక్, సుమంత్, అహ్మద్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులు రైతులకు ముఖాముఖి

విశాలాంధ్ర – బాపట్లటౌన్ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాపట్ల మండలం డిఆర్‌డిఏ కార్యాలయం మీటింగ్ హాల్ నందు ప్రభుత్వ అధికారులకు రైతులకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ ఏ. విజయలక్ష్మి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ప్రధానంగా వ్యవసాయనీటి సంరక్షణ నీటి కుంటలు సామాజిక అటవీ పెంపకాల ద్వారా పర్యావరణాన్ని అభివృద్ధి చేస్తూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు రైతులకు చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ జాబ్ కార్డులు లేని వారిని గుర్తించి విస్తృతంగా కార్డులను చేర్పించడం జరుగుతుందని తెలిపారు. 4 లక్షల కార్డులు ఉండగా వాటిలో 80 శాతం కేవైసీలు పూర్తిచేసి రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచామని తెలిపారు. రైతులకు పంట కాలువల త్రవ్వకాలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా సూక్ష్మ నీటి సాగు పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి.వి రమణ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో బిందు తుంపర్ల సేద్యం ద్వారా నీటిని ఆదా చేస్తూ పంటలకు సమృద్ధిగా నీటిని అందిస్తూ పంటల మార్పిడి నేలపరీక్షలు ఆర్గానిక్ పద్ధతులు వంటి శాస్త్రీయ విధానాల్లో పంట ఉత్పత్తులు పెంచడంలో చాలా సహాయపడుతుందన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంస్థలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వ్యవసాయానికి అనుబంధంగా రుణాలు, సబ్సిడీలు అందించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఎస్సీ ఎస్టీ రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులు, డీఆర్డిఏ ఏపీఎం సురేష్ ఏపీఎంఐపి ఇంజనీర్ రవితేజ, ఏపీవో బాబు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్లు ఎన్ శ్రీలత వి భగవాన్ దాస్, గిరిజన నాయకులు దేవరకొండ రాము ఇండియన్ లేబర్ లైన్ ప్రతినిధి ఏ కిరణ్ కుమార్, చక్రవర్తి, దేవరపల్లి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

యానాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



విశాలాంధ్ర – చెరుకుపల్లి : ఎన్ని ప్రభుత్వాలు మారినా యానాదుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని జిల్లా ఎస్సీ, ఎస్ టి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కొమరగిరి వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన పలు గ్రామాలలో నివసిస్తున్న యానాది కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం ఏర్పడిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా వీరి జీవన విధానంలో మార్పు తీసుకురావడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఇంతవరకు వీరిలో కొంతమందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లాంటివి కూడా లేవని అవి తీసుకోవాలని కూడా వారికి తెలియదని తద్వారా ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందడం లేదని ఆయన అన్నారు. వీరు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లా గిరిజన యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు చౌటూరి రమేష్, ప్రధాన కార్యదర్శి గండల్ల నరేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

విశాలాంధ్ర – చెరుకుపల్లి : అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం నేడు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూఖ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు శివప్రసాద్, ఆర్డీవో రామలక్ష్మి, రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ లక్ష్మి, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1 గంట నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని రైతుల అందరి ఖాతాలలో నగదు జమవుతుందని, రైతు సోదరులు అందరు హాజరు కావాలని ఆయన కోరారు.

క్రీడా పోటీలు

విశాలాంధ్ర–కారంచేడు : కారంచేడు గ్రామ ంలో యార్లగడ్డ నాయడమ్మ హైస్కూల్‌లో మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కారంచేడు గ్రంథాల యం గ్రంథపాలకులు నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినులు, విద్యార్థుల కోసం పరుగు పందెం వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో మొత్తం 35 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలలో విజేతలకు నవంబర్ 20న బహుమతులు అందజేస్తామని గ్రంథపాలకుడు నాగయ్య తెలిపారు. సమాజంలో పుస్తకాల పట్ల ఆసక్తి పెంపొందించడం, పాఠశాల విద్యార్థుల్లో పఠన అలవాటు పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు పాఠశాల విద్యార్థుల్లో విద్య, క్రీడా స్ఫూర్తి, సృజనాత్మకతలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. హెడ్‌మాస్టర్ సామ్రాజ్యం, ఉపాధ్యాయులు పి.డి. మస్తాన్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్లలచెరువులో అశోక్ కుమార్ పర్యటన

విశాలాంధ్ర – సంతమాగులూరు : సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలో అద్దంకి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పర్యటించారు. ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన వైసీపీ మండల మాజీ కన్వీనర్ యర్రంరెడ్డి బ్రహ్మారెడ్డి, కార్యకర్త యామర్తి యాకోబు కుటుంబ సభ్యులను అశోక్ కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా బ్రహ్మారెడ్డి, యాకోబు చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వారి కుటుంబాలకు వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మేకల నాగిరెడ్డి కుమార్తె వివాహం ఇటీవల జరిగింది. ఈసందర్భంగా అశోక్ కుమార్ నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంతమాగులూరు మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ అదవి శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం కార్యనిర్వాహక సభ్యులు కేసరి చెన్నారెడ్డి, యువనేత గడ్డం నర్సిరెడ్డి, బండి కోటిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పోపూరి వెంకయ్య, ఏల్చూరు మాజీ సర్పంచ్ దేవరపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు గుర్రం కొండలు, కోటేశ్వరరావు, హోటల్ బుజ్జి, అన్వేష్, రామాంజనేయరెడ్డి, చాగంటి అంజమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పిల్లలకు ఆటల పోటీలు



విశాలాంధ్ర–సంతమాగులూరు : జాతీయ గ్రంథాలయాల 58వ వారోత్స వాల్లో భాగంగా సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలను మంగళవారం నిర్వహించారు. గ్రంథపాలకుడు బాదం విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన వ్యాసరచన, క్విజ్ ,ఖోఖో, క్యారం ,పిన్ బోర్డు తదితర పోటీలు ఏర్పాటు చేశారు. 41మంది విద్యార్థులు ఉత్సాహంగా ఆటల్లో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ముగింపురోజున బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.

కోటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – చీరాల రూరల్ : కార్తీక మాస శివరాత్రి విశేష పర్వదినం సందర్భంగా చీరాల మండలం లోని ఈపురుపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దుర్గా కోటేశ్వర స్వామి వారి శివాలయం నందు లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లింకు ద్వారా ప్రసారం చేశారు. అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏకాంబరేశ్వర రావు, భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో 1,60,441 మంది రైతులకు రూ.107.2 కోట్లు

– ఇన్‌ఛార్జ్ జిల్లా వ్యవసాయ అధికారిణి,అన్నపూర్ణ

విశాలాంధ్ర – బాపట్ల : అన్నదాత సుఖీభవ పి.యం.కిసాన్ పథకం రెండో విడత నగదును కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయి కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు బాపట్ల నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల జిల్లాలోని 1,60,441 మంది రైతులకురూ.107.2 కోట్లును రైతుల బ్యాంక్ ఖాతాలకు జమచేయుచున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోను 326 రైతు సేవ కేంద్రాలో రెండోవ విడత అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.అర్హులైన రైతులందు కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె అప్రకటనలో తెలిపారు.

ఎరువుల కొరతతో రైతుల ఇబ్బందులు

– సొసైటీలలో దొరకని డి.ఏ.పి.

– ప్రైవేట్ దుకాణాలలో అదనపు భారంతో కొనలేక రైతుల ఇబ్బందులు.

విశాలాంధ్ర-మార్టూరు : రబీ సీజనుకు సిద్ధమవుతున్న రైతులకు డిఏపి ఎరువు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని రైతులు వాపోతు న్నారు. మండలంలో సుమారు వందల ఎకరాలలో మినుము పంట వర్షాల కారణంగా నాశనమైన సంగతి తెలిసిందే. దీనితోపాటు వందల ఎకరాలలో కూరగాయల పంటల రైతులు సైతం పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్ పూర్తిగా నష్టపోయిన రైతులు రబీ సీజన్లో అయినా మొక్కజొన్న పంట సాగు చేయడం ద్వారా కొంత నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చని ఆశతో రైతులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఎక్కువ సొసైటీలో డిఏపి గత 15 రోజులుగా అందుబాటులో లేక అదునుకు సాగు చేయలేక పోతామనే బెంగతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సొసైటీల ద్వారా డిఏపి బస్తా ధర 1350 రూపాయలు ఉండగా బహిరంగ మార్కెట్లో ప్రైవేట్ దుకాణాలలో బస్తా 1500 రూపాయలకు పైగా ధర పలకడంతో రైతులు కొనలేక దిగాలు పడుతున్నారు. రెవిన్యూ సమస్యలతో భూములు ఆన్లైన్ కాకపోవడంతో బ్యాంకు లోన్ పుట్టక రైతులకు అదనపు శాపంగా పరిణమించింది. ప్రభుత్వ సొసైటీలలో లభ్యం కాని డిఏపి ఎరువు ప్రైవేటు దుకాణాలలో మాత్రం లభ్యం కావటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులలో డీఏపీ సొసైటీల ద్వారా పంపిణీ జరగకుంటే రైతు సంఘాలు ప్రజా సంఘాలతో ఆందోళన ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు.

ఇజ్రాయేలు చరిత్రపై అవగాహన అవసరం

విశాలాంధ్ర – బాపట్ల : బైబిల్‌లోని పాతనిబంధన గ్రంథంలో ఉన్న ఇజ్రాయేలు చరిత్రపై అవగాహన పెంచుకోవాలని గుంటూరు బేరియన్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.మోజెస్ అన్నారు. పట్టణంలో విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ప్రార్ధన మందిరంలో ఇన్సీనీటి బైబుల్ కళాశాల ఆధ్వర్యంలో ఇజ్రాయేలు చరిత్రపై ఒక రోజు అవగాహన మంగళవారం జరిగింది. క్రైస్తవ సమాజం యూదుల చరిత్ర తెలుసుకుని ప్రతి ఒక్కరూ క్రీస్తును పోలి నడుచు కోవాలన్నారు. పాత నిబంధన గ్రంథంను ఎక్కువగా అవగాహన చేసుకుంటే కొత్త నిబంధన గ్రంథం సులభంగా అర్థమవుతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ జయబాబు,బోధకులు ఇమ్మానియేలు, కిరణ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటి దీపోత్సవం

విశాలాంధ్ర – చెరుకుపల్లి : కార్తీక మాస మాస శివరాత్రిని పురస్కరించుకొని స్థానిక బాల కోటేశ్వర స్వామి దేవస్థానంలో సాయంత్రం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన 114 మంది దంపతులు ఈ పూజలో పాల్గొని దీపాలను వెలిగించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు రావూరు రఘునందన్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి శాస్త్రోక్తంగా పూజల నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అన్నపురెడ్డి సాంబశివరావు సభ్యులు లక్ష్మి శెట్టి వెంక నారాయణ,రాసం శెట్టి నాగాంజనేయులు, నంబూరు శ్రీనివాసరావు, అట్లా ఆంజనేయులు, కంచి శ్రీనివాసరావు, మేదుకూరు భాస్కరరావు తదితరులు భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

ఆఖరి ధాన్యం గింజ వరకూ కొనుగోలు

– ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందబాబు

విశాలాంధ్ర-కొల్లూరు : ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయ డమే లక్ష్యంగాపెట్టుకుందని వేమూరు ఎమ్మెల్యే నక్కాఆనందబాబు అన్నారు. మంగళవారం కొల్లూరు రైతు సేవా కేంద్రం-1లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జేసీ భావనతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం సీఎం చంద్ర బాబు నాయుడు పక్కా ప్రణాళికతో వ్యవహ రిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేపడతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు, రైతులు మద్దతుగా నిలవా లని కోరారు. గత వైసీపీ ప్రభు త్వంలో కొనుగోలు కేంద్రాలలో వైసీపీ నాయకులు తమకు చెందిన ధాన్యాన్ని మాత్రమే విక్రయించుకొని రైతులను ధగా చేశారన్నారు. చివ రకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన గోతాలను సైతం అమ్ముకునే దుస్థితికి వైఎస్సార్ సీపీ నాయకులు దిగజారి రైతులకు తీరని నష్టం కలిగించారని వాపోయారు. నేడు కూటమి ప్రభుత్వం రైతుకు మేలు చేయడానికి జిల్లాలోనే తొలి కొనుగోలు కేంద్రాన్ని కొల్లూరులో ప్రారంభించిందన్నారు. రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆరపెట్టుకొని, తేమ శాతం 17కు మించకుండా చూసుకొని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయాలు చేసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్న ధాన్యానికి 24 నుంచి 48 గంటల వ్యవధిలో నగదు వారివారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరుగుతుందన్నారు. రైతులు ధళారులను ఆశ్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీడీసీ ఎంఎస్ చైర్మన్ హరిబాబు, ఆర్డీఓ రామలక్ష్మి, సివిల్ సప్లయ్ ఎండీ హరగోపాల్, ఏడీఏ లక్ష్మి, జిల్లా రైస్‌మిల్లు అసోసియేషన్ చైర్మన్ గాంధి, సెక్రటరీనాగేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మధుసూదన్ ప్రసాద్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి : ఎంఈఓలు

విశాలాంధ్ర-నిజాంపట్నం: విద్యా ర్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిం చాలని మండల విద్యాశాఖ అధికా రులు ఆర్.శోభా చంద్, జి.శేషు గోపాలం సూచించారు. మంగళ వారం ముత్తుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల-విద్యార్థుల హాజరు పట్టీలు, మిడ్ డే మీల్స్ రికార్డులను తనిఖీ చేసి, తరగతి గదుల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యా లను అంచనా వేశారు.తదుపరి పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి, భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రతిరోజూ మెనూను ఖచ్చితంగా పాటిం చాలని వారు సూచించారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎంఈఓలు, రాబోయే పబ్లిక్ పరీక్షలకు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ క్రమబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రేరణ నిచ్చారు. పాఠశాల హెచ్‌ఎం వనజాక్షి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు రైతుల ఖాతాల్లో నగదు జమ

విశాలాంధ్ర – నిజాంపట్నం : రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద నగదు బుధవారం ప్రత్యక్షంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజాంపట్నం మండల పరిధిలో అన్నదాత సుఖీభవ పథకం కింద 6,554 మంది రైతులకు రూ.5 వేలు చొప్పున మొత్తం రూ.3.28 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద 5,072 మంది రైతులకు రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.1.01 కోట్లు జమ చేసేందుకు చర్యలు పూర్తయ్యాయని చెప్పారు.రైతులకు ఆర్థిక భారం తగ్గించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ప్రధాన ఉద్దేశం అని ఆయన చెప్పారు.నగదు జమ వివరాలను రైతులు తమ ఖాతాల ద్వారా చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు.

శేషగిరిరావు వర్ధంతి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : మాజీ ఎమ్మెల్యే ముప్పలనేని శేషగిరిరావు 6వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ముప్పలనేని శ్రీనివాసరావు ఆయన స్మృతి వనం వద్ద కుటుంబ సభ్యులు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులుతో కలసి విగ్రహానికి పూలమాలలు వేస ఘనంగా నివాళులర్పించారు.మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు మాజీ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ముప్పలనేని శేషగిరిరావు బాపట్ల మండలం నరసాయపాలెంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండే కష్టపడే తత్వాన్ని అలవరుచుకున్నార న్నారు. బాపట్లకు ఏదో చేయాలన్న తపనే బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి తద్వారా బాపట్ల ప్రాంతంలోని ప్రతిఒక్కరికి నాణ్యమైన విద్యను సామాన్యులకు సైతం అందించి నేటి పోటీ ప్రపంచంలో బాపట్ల కీర్తిని ప్రపంచం వ్యాప్తంగా తెలిసేలా చేసిన విద్యాప్రధాత అని ఆయన సేవలను కొనియాడారు.

విద్యార్థులకు శక్తిబృందాలు విస్తృత అవగాహన

విశాలాంధ్ర-బాపట్ల : జిల్లాలోని శక్తి బృం దాలు వారి పరిధిలోని పాఠశాలలు, కళాశా లల విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ప్రధానంగా పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి డెమో చేసి ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే విషయాలను, కళాశాలలోని విద్యార్థినిలకు శక్తి యాప్, మహిళలకు సంబంధించిన చట్టాలు, బాల్యవివా హాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు తదితర పలు విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మహిళ ఎస్సై ఎం. అనిత ఆధ్వర్యంలోని బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం మంగళవారం బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో గల మాతృశ్రీ ఓరియెంటల్ కాలేజీలోని విద్యార్థినులకు అవగాహన నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయంపై, 112, 181, 1091, 1930, 1098, 1972 అను టోల్‌ఫ్రీ నెంబర్లు వినియోగించవ లసిన సందర్భాలు గురించి ప్రత్యేకంగా వివరించారు. మహిళలకు భద్రత కల్పించేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు, ఆశ్రయం కల్పించే దుకు ఏర్పాటు చేయబడిన సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో అందించే సేవల గురించి విద్యార్థినిలకు వివరించారు. బాపట్ల హెడ్‌క్వార్టర్స్ శక్తిబృందం ఎస్ఐ ఎం. అనిత, వారి బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర- కొల్లూరు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని కొల్లూరు పంచాయతీ కార్యదర్శి ఎం. శంకరరావు అన్నారు. మంగళవారం కొల్లూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రలేఖనం పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మండల పరిధిలోని అనంతవరం శాఖా గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయా ధికారులు వై. రాంబాబు, జి. కనకదుర్గ పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ నగదు జమ

విశాలాంధ్ర – జె.పంగులూరు : అన్నదాత సుఖీభవ రెండవ ఇన్‌స్టాల్మెంట్ లాంచింగ్ ప్రోగ్రాం పిఎం కిసాన్ యోజన పథకం కింద 21వ ఇన్‌స్టాల్మెంట్ క్రింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలకు రూ :7000 జమ చేయడం జరుగునని వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి తెలిపారు. పంగులూరు మండలానికి సంబంధించి 7267 మంది రైతులకు 3.63 కోట్ల అన్నదాత సుఖీభవ డబ్బులు జమకానున్నవని అదేవిధంగా పిఎం కిసాన్ యోజన పథకం కింద 6682 మంది రైతులకు 1.34 కోట్లు జమ అగునని, మొత్తం 4.97 కోట్ల జమ అగునని తెలిపారు.

దళితులు, మైనారిటీలపై దాడులను ఆపాలి

సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం కాపాడాలని కోరుతూ సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-మార్కాపురం : దేశంలో దళితులు, మైనారిటీలు, అట్టడుగు వర్గాల ప్రజలపై రోజు రోజుకు దాడులు తీవ్రమవుతున్నాయని వీటిని వెంటనే నివారించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ క్రిష్ణగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. అట్టడుగువర్గాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, అలాగే సామాజిక న్యాయం, ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరుతూ సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అట్టడుగువర్గాలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం కేంద్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో మత సామరస్యాన్ని దెబ్బ తీసే విధంగా వివిధ కులాల, మతాల మధ్య చిచ్చులు పెడుతూ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. మణిపూర్, ఉత్తరప్రదేశ్, డిల్లీ, కర్ణాటక తదితర రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో మత ఘర్షణల వలన వేలాది మంది అమాయక ప్రజలు మృత్యువాతకు గురయ్యారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ నేడు దేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు జరగడం లేదని, మనువాద మూలాలను ప్రోత్సహించే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను ఏన్డీయే కూటమి ప్రభుత్వం అమలు పరుస్తుందని విమర్శించారు. జాతి సంపదలైన బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, ఎల్ఐసి, హిందుస్థాన్ పెట్రోల్ కెమికల్, ఇండియన్ ఎయిర్లైన్స్ తదితర లక్షల కోట్ల రూపాయల విలువ చేసే వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల బాట చూపుతూ కారు చౌకగా అంబానీ, ఆధానీలకు విక్రయించేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం పై సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏవోకు సీపీఐ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నియోజక వర్గ అధ్యక్షులు ఏలూరి వెంకట రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ నాయకులు డాకాల పుల్లయ్య, కొనకనమెట్ల పార్టీ కార్యదర్శి కె. కోటేశ్వరరావు, తర్లుపాడు మండల పార్టీ కార్యదర్శి చెవుల వీరయ్య, బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ఎల్లంపల్లి మల్లికార్జున రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.హరిబాబు,పార్టీ నాయకులు నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

లక్షద్వీప్‌లో గృహ-పట్టణ పథకాలపై మాగుంట చర్చలు

విశాలాంధ్ర-ఒంగోలు: అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌లో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పథకాల అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేంద్ర పాలిత ప్రాంత లక్షద్వీప్ ప్రభుత్వం, రాష్ట్ర గృహ-పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థికశాఖ మంత్రిత్వ, కవరట్టి స్మార్ట్ సిటీ, హడ్కో, యన్.బి.సి.సి., కేనర బ్యాంకు, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గృహ నిర్మాణం మరియు పట్టణ వ్యవహారాలకు సంబందించి స్వచ్ఛ్ భారత్ మిషన్ - అర్బన్, అమృత్, పి.యం.ఆవాస్. యోజన, పి.యం.ఎస్.వి.ఏ.నిధి పథకాలు మరియు కార్యక్రమాల పనితీరు-పురోగతి, కవరట్టి స్మార్ట్ సిటీలోని ఐ.సి.సి.సి.-ఎస్.పి.వి. నిర్వహణ మరియు హడ్కో-యన్.బి.సి.సి. పనితీరుపై చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వా నికి శిఫార్సు చేస్తానని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

బీసీ సెల్ అధ్యక్షుడు దేవరాజుకు పరామర్శ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం టౌన్‌లో వైసీపీ కనిగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు బత్తుల దేవరాజు వైరల్ ఫీవర్ కారణంగా ప్లేట్లెట్ కణాలు తగ్గటం వలన చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకు ంటున్న విషయం తెలుసుకుని ఈ రోజు ఆయనను పరామర్శించిన నియోజక వర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కొని పలు జాగ్రత్త సూచనలు సూచి ంచి, త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు. మితికాల గురవయ్య, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సవరం రాజేష్,జోసెఫ్ కెనడి,ఇర్ల వెంకటేశ్వర్లు, బత్తుల మాల్యాద్రి, కందేర బాబు, పిన్నిక రవి, చల్లా భరత్, బలభద్ర పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో ఆటల పోటీలు

విశాలాంధ్ర- కురిసేడు : గ్రంధాలయం 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జెడ్పి జిహెచ్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రాలేఖనం స్కిప్పింగ్ క్విజ్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జడ్పిహెచ్‌స్కూల్ ఉపాధ్యాయులు గ్రంథపాలకురాలు సుమతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



విశాలాంధ్ర- కొమరోలు : ద్విచక్రవాహనం నడిపే సమయంలో డ్రైవర్ మాత్రమే కాకుండా వెనక సీటులో కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కొమరోలు ఎస్సై జె .నాగరాజు తెలిపారు. ఐ ఎస్ ఐ మార్గదర్శకాలు ఉన్న హెల్మెట్లు మాత్రమే వాడి, చిన్‌స్టాప్‌ను కూడా తప్పకుండా బిగించాలన్నారు. హెల్మెట్ల వాడకం వల్ల ప్రమాదాల నుండి రక్షణే కాకుండా, దుమ్ము, ధూళి పురుగుల నుండి కంటికి రక్షణ ఇస్తుందన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం చట్ట విరుద్ధం అని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారికి రూ.1000 జరిమానా విధించబడుతుందన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం వలన సంవత్సరానికి సగటున 3400 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాదాల వలన అంగవైకల్యం జరగడం కానీ, కుటుంబ సభ్యులను ఒంటరి చేసి, తీరని వ్యధ మిగిలిస్తున్నారని, వాహనాలు నడిపే సమయంలో మోటార్ వాహన చట్టం నియమ నిబంధనలను పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై కోరారు.

పాఠశాల మధ్యాహ్న భోజనాలను తనిఖీ

విశాలాంధ్ర-కంభం: స్థానికబోర్డుస్కూల్లో డొక్కాసీతమ్మ మధ్యాహ్నబడి భోజనాలను ఎంపీడీవో వీరభద్రాచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండిఎం మెనూలో రుచి, నాణ్యతలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనం తరం పాఠశాల ప్రాంగణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి, ప్రత్యేక అవసరాల పిల్లల హాజరు వ్యక్తిగత నైపుణ్యాలను పరిశీలించారు. విభిన్న ప్రతిభా వంతుల బోధనలో ఉపాధ్యాయులు ఓర్పునేర్పులతో పాటు ప్రత్యేక నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, ఈశ్వరి పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

విశాలాంధ్ర-చీమకుర్తి : ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గం ఈ.ఆర్.ఓ.కె. మాధురి చీమకుర్తి మండల తాసిల్దార్ ఆర్. బ్రహ్మయ్య అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏఈఆర్ఓలతో, తాసిల్దారులు, మున్సిపల్‌స్పెషల్ ఇంటెన్సివ్ డివిజన్లో భాగంగా 2002 వోటర్ లిస్ట్‌లో గల ఓటర్లలో ప్రస్తుతం 2025 ఓటర్ లిస్ట్ నందు నమోదై ఉన్న వారిని గుర్తించి తదుపరి వారి కుటుంబ సభ్యులను వారిని కలిపి యాడ్ ప్రోజెన్సీ ద్వారా అనుసంధానం చేయడం జరుగుతుందని అన్ని పార్టీల వారి బీఎల్ఓలకు సహకరించి, మ్యాపింగ్ చేయుటలో, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించి సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. సంతనూతలపాడు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ వీఆర్వో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. మాధురి, చీమకుర్తి మండల తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

పెండింగ్ ఫైల్స్‌ను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8లు వారం రోజులలో ఎంక్వైయిరీలు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ పీజీఆర్ఎస్ హాల్లో ఒంగోలు నియోజక వర్గానికి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి సూపర్వైజర్లు, బిఎల్‌ఓలతో జరిగిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పాల్గొని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈఆర్‌ఓ మరియు ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు, కొత్తపట్నం తహసిల్దార్లు మధుసూధన రావు, శ్రీమతి శాంతి, ఎఈఆర్‌ఓలు రామానాయుడు, సలోమి, భూపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, బాబురావు, సుధాకర్‌రావు, సూపర్వైజర్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

బోధనను నిరంతరం తనిఖీ చేయాలి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలం లోని ఉపాధ్యాయుల అందరి బోధనను నిరంతరం పర్యవేక్షించాలని, తద్వారా నాణ్యమైన విద్యను అందించవచ్చని కోర్సు డైరెక్టర్ ఎంఈఓ 1 చెల్లి ఆనంద రావు అన్నారు. ఉపాధ్యాయుల బోధ నను మెరుగుపరిచేందుకు మండలంలోని 20మంది అనుభవం కలిగిన ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను ఎంపిక చేశారని, వీరికి మండల కేంద్రంలో రెండు రోజులపాటు ఈరోజు రేపు టీచ్‌టూల్ శిక్షణ నిర్వహిస్తు న్నట్లు ఎంఈఓ 2 తన్నీరు బాలాజీ తెలిపారు. రిసోర్స్ పర్సన్‌లు పి.కృష్ణారెడ్డి డి.బాలకోటయ్య ప్రధానోపాధ్యాయులురాంబాబు, చలపతిరావు, బ్రహ్మయ్య సిఆర్పీలు, సాంకేతిక సిబ్బంది వేణు బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు అన్నదాతన సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

విశాలాంధ్ర-టంగుటూరు : అన్నదాత సుఖీభవ రెండవ విడత నగదు రూ.5వేలు, పి.యం.కిసాన్ 21వ విడత నగదు రూ.2వేలు వెరసి రూ.7వేలు లబ్ధిదారుల ఖాతాల్లో 19వ తేదీన జమ కానున్నాయని మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి తెలిపారు. పి .యం.కిసాన్ నగదు విడుదల కార్యక్రమము ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా కోయంబత్తూర్ నందు ప్రారంభించబడుతుందని, అలాగే అన్నదాత సుఖీభవ నగదు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా విడుదల చేయబడునని తెలిపారు. అలాగే కొండపి నియోజకవర్గ స్థాయిలో మర్రిపూడి మండలం నందు పంపిణీ కార్యక్రమము సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా జరగనున్నట్లు తెలిపారు. టంగుటూరు మండలం నందు అన్నదాత సుఖీభవ పథకం కింద 5456 లబ్ధిదారులకు 2.73 కోట్లు మరియు పి. యం.కిసాన్ కింద 4829 మంది లబ్ధిదారులకు గాను 0.97 కోట్లు వెరసి 3.70 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నవని తెలిపారు. రేపు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటలవరకు జరుగునని గ్రామ స్థాయిలో రైతు సేవా కేంద్రాలలో లబ్ధిదారులు కార్యక్ర మానికి హాజరై ప్రధాన మంత్రి మరియు ముఖ్యమంత్రి అమూల్యమైన వీడియో సందేశాన్ని రైతులు వీక్షించుటకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన దిశా నిర్దేశం గ్రామ సహాయకులకు వివరించారు. ఎక్కువమంది రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి యుగంధర రెడ్డి తెలిపారు.

టీచ్ టూల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : టీచ్ టూల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ లు ఎన్ మధుసూదన్‌రెడ్డి, సీవీ రమణారెడ్డి లు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీచ్ టూల్ పరిశీలకులకు నిర్వహించిన రెండు రోజుల టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో బోధన నాణ్యతను పరిశీలించి మెరుగుపరచడానికి టీచ్ టూల్ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణా తరగతుల్లో పరిశీలకులు అన్ని విషయాలు తెలుసుకొని పాఠశాలలకు వెళ్లి అబ్సర్వేషన్స్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్ ఎం. శ్రీదేవి, టీచ్ టూల్ పరిశీలకులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర - బాపట్ల : విద్యాసంస్థల పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలు, బడ్డీకొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో గంజాయి, సిగరెట్లు, పాన్, గుట్కా వంటి ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీసు అధికారులు ముమ్మరంగా తనిఖీ చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న 80 మందిపై కాట్పో చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గడిచిన 5 నెలల నుండి 1558 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే క్రమంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే గంజాయి వంటి మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు లేదా అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేసే వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1972, 112లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. కాట్పో చట్టం ప్రకారం కేసులు నమోదుచేసినప్పటికీ విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే దుకాణాలను మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారుల ద్వారా తొలగిస్తామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యుత్ అదాలత్ మరియు అవగాహన సదస్సు ఈరోజు స్థానిక బాల కోటేశ్వర స్వామి దేవస్థానం దగ్గరలో ఉన్న శ్రీ రామశాస్త్రి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ సిపిడిసిఎల్ ఎన్ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజి ఆర్ ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ (ఫార్మర్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి) ఫోరం సభ్యులు బాపట్ల సూపరింటెంట్ ఇంజనీర్ ఏ ఆంజనే యులు, బాపట్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి భాస్కరరావుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1.00 వరకు జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించేందుకు ఇది చక్కని వేదిక అని దీనిని అందరు వినియోగించుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం బుధవారం చీరాల నియోజకవర్గ స్థాయిలో చీరాల మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రారంభమవు తుందని చీరాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు టి రత్నకుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్థాయిలోని చీరాల, వేటపాలెం మండలాల పరిధిలోని రైతులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ అధికారి పి నిర్మల దేవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో సమస్యలు పరిష్కరించుకుందాం

– ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి శామ్యూల్

విశాలాంధ్ర - రేపల్లె : కార్మికుల హక్కుల సాధనకై వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కులను సాధించుకునేందుకు ఐక్యమత్యంతో మెలగాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. మంగళవారం రేపల్లె పట్టణంలోని జమిందార్‌కోటలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మికుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సామ్యూల్, జిల్లా అధ్యక్షులు ఎస్‌కె కరీముల్లా, రేపల్లె సీపీఐ పట్టణ సీనియర్ నాయకులు కన్నేగంటి రమేష్, ఏఐటీయూసీ ప్రతినిధులు సింగం వాణిశ్రీ, కోన శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ భవన రంగ కార్మికులు, గోడౌన్ హమాలి కార్మికులు, విద్యుత్, తదితర రంగాల్లో ఉన్న కార్మికులకు యాజమాన్యం పని గంటల భారాన్ని పెంచటం అన్యాయం అక్రమమని ఆయన ధ్వజమెత్తారు. పెత్తందారీ వ్యవస్థలు ఇంకా కొనసాగటం విచారకరమన్నారు. కార్మికుల జీతభత్యాలు కార్మికులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 22న ఏఐటీయూసీ విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం చీరాలలో జరుగుతుందని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కరిముల్లా మాట్లా డుతూ ప్రభుత్వాలు మారిన కార్మికుల తలరాతలు మారడం లేదని ప్రజలకు హామీలిచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో చేయటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులు వారి హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో ప్రభుత్వంతో చర్చలు జరిపి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విన్నవించారు. సీపీఐ రేపల్లె పట్టణ సీనియర్ నాయకుడు కామ్రేడ్ కన్నెగంటి రమేష్ మాట్లాడుతూ ప్రతి దినం కార్మికులు కొనసాగిస్తున్న పనుల ద్వారానే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని, కార్మికులు లేనిదే పారిశుద్ధ్యం కుంటుపడుతుందని కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలని రమేష్ కోరారు. సమారాధన వనభోజనాలను టీడీపీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్, జిల్లా టీడీపీ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రేపల్లె మున్సిపల్ చైర్మన్ కటా మంగ, రేపల్లె మున్సిపల్ వైస్‌చైర్మన్ తూను గుంట్ల విశ్వ నాథగుప్తాలు ప్రారంభిం చారు. మున్సిపల్ డి ఈ మధు సూదనరావు, ఏఈ సామ్యూల్‌జాన్, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు,రేపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శిరంసెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న అగ్రవర్ణ ధనికులు

– బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుదే రాజారావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అగ్రవర్ణ ధనికులు ప్రభుత్వ భూమి కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్న అధికార యంత్రాంగం కూటమి ప్రభుత్వం స్పదించకపోవటం శోచనీయం అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు అన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు ఒక న్యాయం, ధనికులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. బాపట్ల పట్టణంలోని మునిసిపాలిటి పరిధిలో గల సర్వే నెం 339/2 లో 4 ఎకరముల 9 సెంట్ల చెరువు పోరంబోకు ప్రభుత్వ భూమి సుమారుగా రూ. 8 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా చేసి చుట్టు ప్రహరి నిర్మించుకుంటున్న రెవెన్యూ అధికారులు,మునిసిపల్ అధికారులు స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అదే పేదవాడు సెంటు భూమిలో చిన్న గుడిసె వేసుకుంటే రెవిన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు వీరితోపాటు లాఅండ్ ఆర్డర్ అదుపు చేయుటకు పోలీస్ డిపార్ట్మెంట్ కూడా స్పందిస్తారన్నారు. రాజీవ్ గాంధీ కాలనీ,క్రిస్టియన్ పేట, సంబంధించిన దళిత క్రైస్తవులు, క్రైస్తవులు, చనిపోయిన వ్యక్తులను ఖననం స్మశాన వాటిక లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని స్మశాన వాటికకు కేటాయించవలసిందిగా కోరారు.

ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - బాపట్ల : డివిజన్ లెవెల్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం బాపట్ల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో గ్లోరియ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీవో గ్లోరియ అధికారులను ఆదేశించారు. వారిపై జరిగే అఘాయిత్యాలు సామాజిక వివక్ష రూపుమాపడానికి అందరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందేలా తాసిల్దార్లు ఎంపీడీవోలు పనిచేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి కేసులలో తాసిల్దారులు సత్వరమే స్పందించి కుల దువీకరణ పత్రాలు ఇస్తున్నారని ప్రస్తుతం పెండింగ్ ఏమీ లేవని డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని అందరు తాసిల్దారులు ఎంపీడీవోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రిఫ్రెషర్ టీచ్ టూల్ ట్రైనింగ్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం నందు రెండు రోజులు రిఫ్రెషర్ టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల నందు మంగళవారం డ్రైవింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు కోర్సు డైరెక్టర్లుగా మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్, మాస్టర్ ట్రైనర్లుగా షేక్. రహమత్, దుమావత్ బాలకృష్ణ నాయక్,మరియు మండలంలోని టీచ్ టూల్ అబ్జర్వర్స్ పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ సార్ మాట్లాడుతూ టీచ్ టూల్ ప్రోగ్రాం ద్వారా ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలు పెంపొందించుకొని విద్యార్థులకు మంచి బోధన అందించవలసినదిగా కోరడమైనది. మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి, పాల్గొన్నారు.

పుస్తకాలను కొనుగోలు చేసి చదవటం చక్కని అలవాటు

విశాలాంధ్ర - బాపట్లటౌన్: పుస్తకాలను కొనుగోలు చేసి చదవడం ఉత్తమ విద్యార్థి లక్షణమని, వ్యవసాయ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవ దానికి వ్యవసాయ సంబంధిత గ్రంథాలతో పాటు ఇతర పుస్తకాలను చదవ డాన్ని అలవాటుగా చేసుకోవాలని ఉజ్వల భవిష్యత్తుకు పునాది అవుతుందని వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి ఆంధ్ర ప్రదేశ్ ప్రాసెసింగ్ సొసైటీ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ విభాగ ముఖ్య కార్య నిర్వహణాధికారి డాక్టర్ గద్దం శేఖర్ బాబు అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న 8వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వ్యవసాయ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు న్నాయని కేవలం డిగ్రీతో సరిపెట్టుకోకుండా పి.జి, పి.హెచ్.డి.లు కూడా చేయాలని వాటి ద్వారా పొందగలిగే ఉన్నతోద్యాగాల గురించి వివరించారు. ఒకసారి రాయటం పదిసార్లు చదవటంతో సమానమని, అందువలన తమ పాఠ్యాంశాలను రాయడంలో విద్యార్థులు శ్రద్ధ వహించాలన్నారు. క్లాసులో నోట్స్ రాయడం ఎంతో అవసరమని, ఆ నోట్ పుస్తకాలే పరీక్షల సమయంలో ఎంతగానో ఉపయోగకారిగా ఉంటాయని తెలిపారు.ఈ నాలుగు సంవత్సరాల బీఎస్సీ ఆనర్స్ ఏ.జి.లో క్రమశిక్షణతో కూడిన మీ ప్రవర్తనే మీ భవిష్యత్తును నిర్దేశిస్తుంది కాబట్టి అత్యంత జాగరూకతతో మెలగాలని, వ్యవసాయ విద్యార్థులు ఎందరో సివిల్ సర్వీస్ సెస్ లో రాణించి, ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ వంటి ఉన్నతోద్యాగాలను సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి, డా.లాల్ అహమద్ మొహమ్మద్, డాక్టర్ ఎం.శ్రీరేఖ, డాక్టర్ ఎం.సంధ్య, అగ్రానమి విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్, బోధనా బోధనేతర సిబ్బంది, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.